www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం, 8 ఆగస్టు 2024 పేజీలు : 4

## నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

- గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది, పిల్లలను వారి పిల్లలుగా భావించాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



వివరాలు 2లో



2లో..

# ఇక సాగుకు ధోకా లేనట్టే ..

| | | |
|---|---|---|
| రెండు పంటలకు పుష్కలంగా నీరు | రెండు పంటలకు పుష్కలంగా నీరు<br>నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు | పాలేరు రిజర్వాయర్ నుండి లెఫ్ట్ మెయిన్ కెనాల్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి |

శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో రెండు పంటలు పండించుకోవడానికి, రెండు కాల్వలకు పుష్కలంగా, కావాల్సిన నీరు ఉన్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కూసుమంచి మండలం పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి లెఫ్ట్ మెయిన్ కెనాల్ రెండో జోన్ కు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద 2.75 లక్షల ఆయకట్టు, 37 మండలాల పరిధిలో ఉందన్నారు.

ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్)

### రాష్ట్ర ఉపముఖ్య మంత్రి భట్టితో

## కూనంనేని భేటీ

**కేటీపీఎస్, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే...**



**భద్రాద్రి జిల్లా/అక్షరం న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రగతి భవన్లోని విక్రమార్క ఛాంబర్లో బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని నియోజకవర్గానికి సంబందించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లడంతోపాటు లేఖలు అందించారు. ఈ మేరకు భేటీ అంశాలను మీడియాకు వివరించారు. పాల్వంచ ధర్మల్ విద్యుత్ కర్మాగారంలో ఇటీవల తొలగించిన ఏ, బి, సి ప్లాంట్ల స్థానంలో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటుకు సంబందించిన ప్రక్రియను వేగవంతం చేయాలనీ, 800 యూనిట్ల ఉత్పత్తి సామర్ధ్యంతో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయాలనీ మంత్రిని కోరినట్లు తెలిపారు. కేటీపీఎస్ నందు చోటు చేసుకున్న రూ. రెండు వేల కోట్ల స్క్రాప్ కుంభకోణంలో పాత్రధారులు, సూత్రదారులు అవినీతిని, అక్రమాలు నిగ్గు తేల్చే విషయంలో జాప్యం చోటు చేసుకుంటోందని, దీనిపై ప్రేత్యేక ద్రుష్టి సారించాల్సిన అవసరం ఉందని భట్టిని కోరినట్లు, ఈ కొంభకోణంపై సమగ్ర విచారణ జరిపించి ప్రజల ఆస్తిని కాపాడాలని కోరడంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు. పిఆర్సీ కోసం చట్టబద్దంగా సమ్మె చేసిన ఉద్యోగులను అసబ్బద్దంగా మిగతా2 లో..



## కబ్జాదారుల ఆగడాలకు రైతు బలి..

**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** భూ కబ్జాదారుల ఆగడాలకు ఖమ్మం జిల్లాలో మరో రైతు బలి అయ్యాడు. జులై2న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం పొద్దుటూరులో భూ కబ్జాదారుల ఆగడాలకు బోజడ్ల ప్రభాకర్ అనే రైతు పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన మరువకముందే.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం జాన్ పహాడ్ తండాలో భూ కబ్జాదారుల దాటికి సన్న చిన్న కారు రైతు ఏలేటి వెంకటరెడ్డి (46) తన పొలం వద్దనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంటున్న రైతులు ఆత్మహత్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగిస్తున్నాయి. రైతు వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం రూరల్ మండలం జాన్ పహాడ్ తండాకు చెందిన ఏలేటి వెంకటరెడ్డి , భూపాల్ రెడ్డి అనే అన్నదమ్ములు ఉన్నారు.

2లో..

- పెట్రేగి పోతున్న భూకబ్జాదారులు..
- పట్టించుకోని పోలీసులు...
- ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో వరస ఘటనలు..
- సంచలనం కలిగిస్తున్న రైతుల ఆత్మహత్యలు..

# ఇక సాగుకు ఢోకా లేనట్టే..





(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ లో 1.25 లక్షల ఎకరాల ఆయకట్టు వుందని ఆయన తెలిపారు.

గోదావరి పరివాహక ప్రాంత నీటిని దూరదృష్టితో సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది ఆయన అన్నారు. భవిష్యత్తులో కృష్ణ బేసిన్ లో నీటికి సమస్యలు వస్తే, సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని సాగుకు ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. రూ. 80 కోట్ల వ్యయంతో ఏన్కూరు లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టినట్లు, ఆగస్టు 15 కల్లా పనులు పూర్తి చేసుకొని, నీటిని విడుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. వర్షాలు పడక శ్రీశైలం, నాగార్జున సాగర్ లకు నీరు రాకపోతే, ప్రత్యామ్నాయంగా ఏన్కూరు లింక్ కెనాల్ తో గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. దీనితో సుమారు 1.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు, వందలాది మైనర్ ఇర్రిగేషన్ వనరులు, లంకాసాగర్ లకు నీరు



అందుతుందని, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని దీన్ని చేపట్టినట్లు ఆయన అన్నారు. ఈనెల 15 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టును ప్రారంభించుకోబోతున్నామన్నారు.

దేవుళ్ళు దీవించబట్టే ఇందిరమ్మ రాజ్యంలో రెండు పంటలకు సరిపడా నీరు వచ్చిందని మంత్రి తెలిపారు. రైతును రాజు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, రైతు భరోసా అందించబోతున్నామని ఆయన అన్నారు. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర అందిస్తున్నట్లు, పంటలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వంచే ఏర్పాట్లు చేస్తున్నట్లు, సన్న వడ్లకు రూ. 500 ల బోనస్ అందించనున్నట్లు ఆయన అన్నారు.

అనంతరం మంత్రి పాలేరు మినీ హైడల్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రం పనిచేయకపోవడంపై కారణాలు అడిగారు. నీరు విడుదల అయ్యే సందర్భంలోగా కేంద్రంలో మరమ్మత్తులు ఉంటే పూర్తిచేసుకొని, ఉత్పత్తికి సిద్ధంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మినీ హైడల్ కేంద్రానికి సంబంధించి వివరాలతో సమగ్ర నివేదిక వెంటనే సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఇఇ వెంకటేశ్వర రావు, హైడల్ స్టేషన్ ఏడిఇ పద్మజ, ఏఇ అఖిల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది, పిల్లలను వారి పిల్లలుగా భావించి, వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్, నగరంలోని అల్లిపురం రోడ్, చావా రామయ్య నగర్ లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకుల పరిసరాలు, తరగతి గదులు, టాయిలెట్లు, డార్మెటరీ బ్లాక్, కిచెన్ షెడ్లు, బియ్యం, పప్పు, వంట సరుకులు, కూరగాయల స్టోర్ లను ఆయన పరిశీలించారు. విద్యార్థినులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించి, వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం, స్నాక్స్, కోడిగుడ్డు పెడుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ పండ్లు ఇస్తున్నది లేనిది అడిగారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ఉంటాయి కనుక విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బాధ్యులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా మెరుగైన సౌకర్యాలను కల్పించాలన్నారు. పాఠశాల పరిసరాలల్లో ఎక్కడ చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు గాని లేకుండా చూడాలని, లోపల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. తరగతి గదిలో గాలి, వెలుతురు బాగా ఉండాలని, గదులలో అవసరాన్ని బట్టి, అదనంగా లైట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రిపూట విద్యార్థినులు బయటకు రాకుండా పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి, సాయంత్రం సమయంలో సబ్జెక్టుల వారీగా వెనుకబడిన పిల్లలకు ప్రత్యేకంగా బోధించి, వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బడి పంతులుగా మారి విద్యార్థుల వద్దకు వెళ్లి స్వయంగా విద్యా బోధన చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం పలు అంశాల పట్ల ప్రశ్నలడిగి, సమాధానాలు రాబట్టారు. పాఠశాలలో గ్రంథాలయం, తరగతి గదులలోని విద్యార్థినులను పలకరిస్తూ, వారి పాఠాలు, సిలబస్ గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు వారి పుస్తకాలలో నుండి పలు ప్రశ్నలను వేస్తూ వాటిని చదవడం, వ్రాయడంలో మెళకువలు చెపుతూ, విద్యార్థులు ఎదుర్కొనే సందేహలను నివృత్తి కలెక్టర్ నివృత్తి చేశారు. పాఠశాలకు వెళ్లే అప్రోచ్ రోడ్డుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, గురుకుల ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలను స్వీకరించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 7 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు ఆయన జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయానికి వెళ్లి ప్రత్యేక అధికారిగా బాధ్యతలను చేపట్టారు. ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ పదవీకాలం ఈ నెల 6 తో ముగిసి పోవడంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రజాపరిషత్ లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలను స్వీకరించారు. జిల్లా ప్రజాపరిషత్ సీఈవో ఎస్. వినోద్, డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా ప్రజాపరిషత్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు.

అనంతరం బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాపరిషత్ సిఇఓ గా వెళ్లనున్న ఎస్. వినోద్ ను కలెక్టర్ శాలువా కప్పి సన్మానించారు. ఆయన జిల్లాకు అందించిన సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర ఉపముఖ్య మంత్రి భట్టితో కూనంనేని భేటీ

(మొదటి పేజీ తరువాయి)

బదిలీ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ బదిలీలను నిలుపుదల చేయాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతిపాదనలో ఉన్న, జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబందించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఏడు నెలల కాలంలో కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి పనుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు సంపూర్ణ సహాయ సహకార అందిస్తుండటంపై కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

## కబ్జాదారుల ఆగడాలకు రైతు బలి..

(మొదటి పేజీ తరువాయి)



వీరి వాటాకు వచ్చిన భూమిలో వెంకటరెడ్డి తమ్ముడు భూపాల్ రెడ్డి అనే రైతు అదే గ్రామానికి చెందిన జాటోత్ వీరన్న కు ఎకరం భూమిని విక్రయించాడు.

డబ్బులు చెల్లింపులో అలసత్వం వహించి విడతల వారీగా చెల్లిస్తూ భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యుల ప్రమేయం లేకుండా గుట్టు సప్పుడుగా ప్రాంసరీ నోట్, అగ్రిమెంట్ పత్రాల పై సంతకాలు తీసుకొని గతంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. సరిహద్దుల విషయంలో మరో మారు తప్పుడు పత్రాలు సృష్టించి సంతకాలు తీసుకొని ఆ భూమిని తన వశం చేసుకునేందుకు ప్రయత్నించాడు. వీరన్న ఆగడాలు తట్టుకోలేక భూపాల్ రెడ్డి తీవ్ర మనస్థాపానికి గురై 2021లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో జాటోతు వీరన్న కొనుగోలు చేసిన భూమి సాగుకు అనుకూలంగా లేదని భావించి, భూపాల్ రెడ్డి అన్న వెంకటరెడ్డి భూమి ని దాదాపు ఆర ఎకరం మేరా సరిహద్దు భూమిని కబ్జా చేసి సాగు చేయటం ప్రారంభించాడు. దీనిని అడ్డుకునేందుకు వెళ్లిన వెంకటరెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించాడు. పలు దఫాలు దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డాడు. వీరన్న పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ వివాదంలో ఇరువురు కూడా కోర్టును ఆశ్రయించి ఎవరికి వారుగా పై చెయ్ సాధించారు. ఈ వివాదం దాదాపు గత 10 సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తుంది. సుడో మావోయిస్టుగా పేరు ఉన్న జాటోత్ వీరన్న తరచూ ఏదో ఒక వివాదంలో తలదురుస్తూ దౌర్జన్యంగా భూకబ్జాలకు పాల్పడి సాగు చేస్తున్న వీరన్న ను ఎదుర్కొనే శక్తి వెంకటరెడ్డికి లేకుండా పోయింది. ఈనెల నాలుగో తేదీన ఆదివారం ట్రాక్టర్ సహాయంతో తను ఆక్రమించిన భూమిని దున్నుతూ పొలం వేసేందుకు వీరన్న సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో వెంకటరెడ్డి తన పొలానికి వచ్చి చూడగా అప్పటికే ట్రాక్టర్ సహాయంతో వీరన్న తో పాటు అతని కుటుంబ సభ్యులు నాట్లు వేసే పనిలో నిమగ్నమే ఉన్నారు. ఆ పనులను ఆపమని వెంకటరెడ్డి ఎంత వేడుకున్నా కూడా వారు వినలేదు. పోలీసులకు ఫిర్యాదులు అనేకమార్లు చేసినా కూడా ప్రయోజనం లేకుండా పోయింది. మరోవైపు తన పొలం కండ్ల ఎదుటే కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఊరుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన వెంకటరెడ్డి తన పొలంలో ఉన్న పురుగుల మందు తాగి సెల్ఫ్ వీడియో తీసుకున్నాడు. తన చావుకు జాటోత్ వీరన్న అతని కుటుంబ సభ్యులేనని, పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తన సెల్ఫీ వీడియోలో ఆవేదనను వ్యక్తం చేశారు. ఈనెల 4న పురుగుల మందు తాగిన వెంకటరెడ్డి మూడు రోజులు పాటు ఖమ్మంలోని శ్రీ రక్ష ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ బుధవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వెంకట్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ఖమ్మం రూరల్ పోలీసులు జాటోత్ వీరన్న తో పాటు మరో ఆరుగురుపై 306 రెడ్ విత్, 447,427 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖమ్మం రూరల్ పోలీసులు తెలిపారు.

### ఖమ్మం జిల్లాలో వరస ఘటనలు..

ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లాలో రైతులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న కూడా ఇటుపోలీసులు అటు మంత్రులు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోలేకపోవడం తీవ్ర చర్చంగా మారింది. నిన్న పొద్దుటూరులో లేడు ఖమ్మం రూరల్ లో చోటు చేసుకున్న రైతు ఆత్మహత్యల ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగిస్తున్నాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయంతో ఇటుప్రజలు అటు అన్నదాతలు ఉన్నారు. పోలీసుల నిర్లక్ష్యానికి, భూ కబ్జాదారుల ఆగడాలకు మరిన్ని ప్రాణాలు పోతాయేమోనని జనం భయంతో వణికిపోతున్నారు. భూ కబ్జాదారులను ఉక్కు పాదంతో అణచిన్నప్పుడే కొంతైనా ప్రయోజనం చేకూరుతుంది.

## పంచాయతీరాజ్ ఉద్యోగం సాధించిన గుంపుల ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 07(అక్షరం న్యూస్):** నిరుపేద అమ్మాయి పట్టుదలతో చదివి నూతనంగా వెలువడిన పీజీ పీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన సౌమ్యకు మండలంలో పలువురు ప్రశంసల లంజలు కురిపిస్తున్నారు స్థానిక వివరాలు వెళితే ఓదెల మండలం లోని గుంపుల ప్రభుత్వ పాఠశాలలో 2012వ సంవత్సరంలో10వ తరగతి విద్యను అభ్యసించిన గట్టు సౌమ్య తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షలో నెగ్గి ప్రభుత్వ ఉద్యోగం సాధించింది.గుంపుల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సౌమ్య తండ్రి లేకపోవడంతో. చదువుపై బట్టతలతో ఎలాగైనా ఉద్యోగం సాధించి తల్లిదండ్రులు పేరు నిలబెట్టాలని ఒక సంకల్పంతో ఉద్యోగం సాధించారు గుంపుల గ్రామానికి చెందిన కీర్తిశేషులు గట్టు రాములు, సునీత దంపతుల రెండో కుమార్తె సౌమ్య, స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతిలో అత్యధిక జిపిఏ సాధించి బాసరలోని ట్రిపుల్ ఐటీ లో సీటు పొంది బీటెక్ పూర్తి చేసింది. అనంతరం జేఎన్టీయూలో ఎంటెక్ సైతం పూర్తి చేసి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి పంచాయితీ రాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగాన్ని సాధించింది. మారుమూల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన నిరుపేద కుటుంబానికి చెందిన బాలిక ఇంజనీరుగా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.తమ పాఠశాల పూర్వ విద్యార్థిని గట్టు సౌమ్య పట్టుదలతో శ్రమించి కఠినమైన పోటీ పరీక్షల్లో నెగ్గి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల గుంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సారంగపాణి మరియు ఉపాధ్యాయ బృందం ఆమె కు అభినందనలు తెలియజేశారు.

## తల్లి పాలు బిడ్డకు రోగ నిరోదక శక్తి పెంచుతుంది



**నాగర్ కర్నూల్ జిల్లా /తెలకపల్లి /ఆగష్టు 7(అక్షరం న్యూస్):** మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనము తెలకపల్లి లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను, తల్లిపాలు ఇవ్వడానికి ప్రోత్సహించడం అనే అంశంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలకపల్లి సెక్టార్ సూపర్వైజర్ కే పద్మ .తెలకపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి వేముల భాస్కర్. అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బి.నిరంజన్. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ ప్రతి గర్భవతి కాన్పు అయిన వెంబడే మొదటగా వచ్చే లేత పసుపు పచ్చని పాలు ముర్రు పాలు అంటారు. వీటిని శిశువు పుట్టిన గంటలోపే తప్పనిసరిగా పట్టియాలని ఇలా పట్టించినట్లయితే ఆ బిడ్డకు జీవితాంతం ఏ రోగాల బారిన పడకుండా, వ్యాధి నిరోధక శక్తి పెరిగి అన్ని రోగాల నుండి రక్షణ ఇస్తుందని తెలిపారు. తల్లిపాలు కూడా తల్లికి బిడ్డకు ప్రేమ అనుబంధం పెరుగుతుంది. తల్లిపాలలో కల్తీ లేదని పైసా ఖర్చు లేకుండా బిడ్డకు పట్టించవచ్చని తెలిపారు. కేవలం ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అందులో బిడ్డకు సరిపోయిన మినరల్స్ వాటర్ , విలువైన పోషకాలు అందుతాయి కాబట్టి ఆరు నెలలు అవే పాలు ఇవ్వాలని తెలిపారు. ఆ తర్వాత రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇస్తూ అనుబంధ ఆహారం పాలామృతము మనం ఇంట్లో తయారు చేసుకున్న పండ్ల గుచ్చు లాంటివి తినిపించాలని తెలియజేశారు. అంతేకాకుండా తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లులకు గర్భాశయ క్యాన్సరు రొమ్ము క్యాన్సరు రాదని తల్లులు నాజూగ్గా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అక్బరీ ,లక్ష్మి ,చంద్రకళ రామచంద్రమ్మ ,రాధలు తల్లులు మమత, రజిత, మాధవి, చాంద్బి, భాగ్య ,దేనా, జె .శివలీల ,నాగలక్ష్మి సుజాత తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్స్‌కు అవార్డుల పంట...






**- పలు సేవా కార్యక్రమాలకు మల్టిపుల్‌లో అవార్డులు ...**

**ఖమ్మం/వైరా ఆగస్టు 7 (అక్షరంన్యూస్):** లయనిజంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగే అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డుల కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైరాకు మరియు లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ ల కు అవార్డులు రావటం చాలా సంతోషదాయమని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి మల్టిపుల్ అవార్డుల కార్యక్రమంలో జిల్లా స్థాయిలో అత్యధిక మెంబర్షిప్ గ్రోత్ ను ఇచ్చినందుకు జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబుకు మహిళా సభ్యుల గ్రోత్ కు ఎఫ్ డబ్ల్యు సి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతికి, లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావుకు, గ్రేట్ విజన్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మికి మల్టిపుల్ ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డ్స్



అభినందనీయమని వైరా రెండు క్లబ్బులు కూడా రాష్ట్రంలోనే అత్యధికంగా 20 లాప్టాప్ లు 105 కుట్టుమిషన్లు 15 వీల్ చైర్స్ 10 ట్రై సైకిళ్లు 9 తోపుడుబండ్లు విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత చదువులు నిమిత్తం ఆర్థిక సహకారం పలు సామూహిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అత్యధిక స్థాయిలో కంటి ఆపరేషన్లు ఉచిత కంటి నిర్ధారణ కార్యక్రమాలు అవార్డు రావడం క్లబ్ లకు గర్వకారణం అని అన్నారు. ఇక ముందు ముందు కూడా క్లబ్బులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి అవార్డు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియ చేశారు. లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు ,గ్రేట్ విజన్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, కార్యదర్శి అబ్బూరి రమేష్ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ చింతోజు నాగేశ్వరరావు గంగవరపు కిషన్ రాయి జాల పుల్లారావు ఉయ్యూరు రామకృష్, తాడికొండ రాము, కొమిరిశెట్టి శ్రీధర్, కట్ల సురేష్, కొమ్మినేని శివ, జాల మహాలక్ష్మి నూకల ప్రసాద్ నూకల వాసు వై. బుచ్చి రామారావు, పులి కృష్ణార్జునరావు హనుమాయమ్మ మాదినేని సునీత తదితరుల అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన..

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 7, అక్షరం న్యూస్:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల విశిష్టత పై గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పట్టణంలోని గాంధీ నగర్ ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా జిల్లా కో-ఆర్డినేటర్ లయన్ మాటేటి శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యతను తెలుపడానికి ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. అమృత తుల్యమైన తల్లిపాలలో శిశువు సమగ్రాభి వృద్ధికి కావలసిన పిండి పదార్థాలు, క్యాల్షియం, ఐరన్, ఖనిజాలు, విటమిన్లతో పాటు వివిధ పోషకాలతో కూడిన ఆహారం సమ పాళ్లలో లభిస్తాయని తల్లి రొమ్ము పాలు ఇవ్వడం ద్వారా న్యుమోనియా, కామెర్లు లాంటి వైరస్ లను ఎదుర్కునే శక్తి శిశువుల్లో పెంపొందుతుందని,



తెలిపారు.తల్లి పాలు అత్యంత సహజ సిద్ధంగా రక్షించే టీకాగా పనిచేస్తుందని, తద్వార తల్లికి రొమ్ము క్యాన్సర్ మధుమేహం, గుండెపోటు వంటి వ్యాధులు రాకుండా అడ్డుకుంటుందని వివరించారు. తల్లిపాలను తమ బిడ్డలకు అందించి మంచి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు ఆడెపు సదానందం, దాసరి ప్రసాద్, నాగ మల్ల ప్రశాంత్ కుమార్,శారద అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, అంజలి ఆశా వర్కర్లు స్వరూప, సుగుణలతో పాటు బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట ఫలితమే ఎస్ఆర్‌టి కాలని నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు

**-పక్కా గృహాల మంజూరుకు కృషి చేస్తా...**

**-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి జిల్లా/ఆగష్టు07/అక్షరం న్యూస్ :** పోరాటాలు, సింగరేణి యాజమాన్యంపై వత్తిడి చేసిన ఫలితంగానే రుద్రంపూర్ ఎస్ ఆర్ టి కాలని నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు మంజూరయ్యాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎస్ ఆర్ టి కాలని నిర్వాసితులకు గంగాహుస్సేన్ బస్తి సమీపంలో కేటాయించిన స్థలాల్లో భూమిపూజ నిర్వహించిన అనంతరం కూనంనేని లబ్ధిదారులకు హక్కులు కల్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఎస్సార్టీ కాలనీలో నివసించే మాజీ కార్మికులు, మాజీ కార్మికుల కుటుంబాలు, పేదలను సింగరేణి యాజమాన్యం ఖాళీ చేయించి ఇండ్లను కూల్చివేయడంతో ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని పలుమార్లు ఆందోళనలు నిర్వహించి, అధికారులకు వినతులు



అందించడంతో గంగాహుస్సేన్ బస్తీలో ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. వీరికి పక్కా గృహాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో సింగరేణి యాజమాన్యం, మున్సిపల్ శాఖ మౌళికవసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ సల్మాన్ రాజు, చైపర్సన్ కాపు సీతా లక్ష్మి, కౌన్సిలర్లు అనిల్, బోయిన విజయ్, ప్రసాద్, మాజీ కౌన్సిలర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలోనే శిశువుకు వైద్యం అందించిన ఎంసిహెచ్ ఆర్ఎంఓ

**- వరద నీటిని దాటి శిశువుకు వైద్యం అందించిన డా వీరబాబుకు ప్రజల నుంచి ప్రశంసల వర్షం**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.07/ అక్షరం న్యూస్:** దేహానికి ఏదైనా అనారోగ్యం కలిగితే ప్రజలు ప్రార్థించేది మొదటిది దేవుళ్లను, రెండవది వైద్యులను. నిత్యం ఎంతో మంది రోగులకు చికిత్స అందిస్తూ వారి ప్రాణాలను వైద్యులు కాపాడుతుంటారు. కొన్ని సందర్భాల్లో వైద్యులు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలు కాపాడుతుంటారు. మున్సిపాలిటీ పరిధిలోని రామవరం మాతా శిశు సంరక్షణ కేంద్రం వెళ్లేదారిలో ఉన్న వాగు బుధవారం కురిసిన వర్షం కారణంగా పొంగి రోడ్డుపై నుంచి వరద ప్రవాహానికి ఆసుపత్రి లోపటికి పోకుండా ఆసుపత్రి ఎదురుగా నీరు ప్రవహించడంతో రాకపోకలు ఆగిపోయాయి. రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నందున భారీ వరద నీరు ఆసుపత్రిలోనికి వెళ్లేందుకు విల్లేని వరద నీటి ప్రవాహాన్ని సైతం లెక్కచేయకుండా వాగు దాటి వచ్చి రామవరం మాత శిశు అరిగ్య కేంద్రం ఆర్ఎంఓ డాక్టర్ వీరబాబు వైద్యం అందించారు. వైద్యం కోసం వచ్చి వరద కారణంగా ప్రధాన గేటు వద్ద గర్భిణి, శిశువు అక్కడే ఆగిపోయిన విషయం తెలుసుకున్న ఎంసిహెచ్ ఆర్ఎంఓ వీరబాబు అక్కడికి చేరుకొని వారికి వైద్యం అందించారు. రోడ్డుపైనే వైద్య సేవలు అందించి అందరి చేత అభినందనలు అందుకున్నారు. సాహసోపేతంగా ముందుకు వచ్చి వైద్యం చేసిన వైద్యున్ని పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు.

# న్యాయవాద దంపతులపై పోలీసుల దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన


**-పోలీసుల తీరును మార్చుకోవాలని న్యాయవాదుల మండిపాటు....**




**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ఆగష్టు07/అక్షరం న్యూస్** : సమాజంలో న్యాయం కోసం విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై పోలీసులు దాడులకు పాల్పడడం అత్యంత దారుణమని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కోర్టు ఆవరణలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు, జనగామ జిల్లా లో బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది గద్దల అమృతరావ్ వారి సతీమణి గద్దల కవిత దంపతులు తమ క్లైంటును కలవడానికి స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లగా అక్కడ పోలీసులు వారిపై దాడి చేసి కొట్టడం సహించలేని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా నేడు కొత్తగూడెం న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారని . దాడికి పాల్పడ్డ సంబంధిత పోలీసులపై చర్యలు చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో పునరావతం కాకుండా చూడాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు , ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు తోటమల్లేశ్వరరావు కార్యదర్శి ఎం ఎస్ ఆర్ రవి చంద్ర, కార్యవర్గ సభ్యులు డి రవి కుమార్, సాదిక్ పాషా ఎన్ ప్రతిభ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు .

# విద్యార్థులు కష్టపడి చదివి వృద్ధిలోకి రావాలి





**- కేజీబీవీ స్కూల్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన**

**- స్మార్ట్ ఫోన్ లతో అనేక అనర్థాలు ఉన్నాయి**

**- విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణి...**

**- క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపుతాయి**

**- ప్రతి రోజు వ్యాయామం చెయ్యాలి**

**- గార్ల -బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్**

**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు 7/అక్షరం న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ విద్యార్థినిలకు సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్,మైనర్ బాలికలకు వివాహాలపై అవగాహన కార్యక్రమమును ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, వాటి వల్ల సైబర్ నేరగాళ్లు స్మార్ట్ ఫోనులకు పంపే పలు రకాల సైట్ లను,యాప్స్ లను చూసుకోకుండా ఓపెన్ చేస్తే మన ఖాతాలోని డబ్బులు మనకు తెలియకుండానే దోచేయడం జరుగుతుందని దీనిపై విద్యార్థులకు తల్లిదండ్రులు పూర్తి అవగాహన చేయాలని కోరారు. విద్యార్థినిలు కష్టపడి చదువుకొని వృద్ధిలోకి రావాలని,అదే విదంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపుతాయని ప్రతి రోజు వ్యాయామం చెయ్యాలని తెలిపారు.అనంతరం విద్యార్థినిలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్కూల్ స్పెషల్ ఆఫీసర్, పీజీ సిఆర్టి, యూజీ సిఆర్టి,టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

**- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ ఆగష్టు 7(అక్షరం న్యూస్):** పేద బడుగు బలహీన వర్గాలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాశ్వత పథకాలను ప్రవేశపెట్టడం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడం ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడం జరుగుతుందని ఇప్పటికే అనేక గ్యారెంటీలకు బడ్జెట్లో నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దుర్వినియోగం చేయకుండా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీంద్ర.నిజాం. కావలి శ్రీను.పద్మమ్మ. వైస్ ఎంపీపీ నిర్మల మండల మహిళా అధ్యక్షురాలు భార్గవి. మాజీ ఎంపీటీసీ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## పశువులను రోగాల బారిన పడకుండా చూడాలి

**- మంగనూర్ పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ చేసి జిల్లా పశు వైద్యఅధికారి**



**నాగర్ కర్నూల్ ఆగష్టు 7(అక్షరం న్యూస్):** ప్రస్తుత వర్షాలకు చిగురిస్తున్న గడ్డి మొలకలకు పశువులు,గొర్రెలు మేకలు రోగాల బారిన పడకుండా రైతులకు,గొర్రెల పెంపకం దారులకు అవగాహన కల్పించాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా,జి.వి.రమేష్ సిబ్బందినీ ఆదేశించారు. ఆయన బుధవారం బిజినేపల్లీ మండలంలోని బిజినెపల్లి పశువైద్య శాల, మండలం లోని మంగనూర్ సబ్ సెంటర్,లట్టుపల్లి సెంటర్ పాలెంసెంటర్ లను ఆకస్మికంగాతనిఖీ చేశారు , ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,మంగనూరు పరిదిలోని అన్ని గొర్రెలకు నీలినాలుక టీకాలు వేయించాలి, రైతులు పసుగ్రాసాలను సాగు చేయాలని జిల్లాలో పశు సంపద పెంపొందించాలని తెలిపారు.ఆయన వెంట పాలెం డాక్టర్ పవన్ కుమార్,వెటర్నరీ అసిస్టెంట్లు పి.శ్రావణి, జ్యోతి,అజీమ్, ఓ ఎస్.లుఅన్వర్, ఖాదర్, గోపాల్ మిత్ర వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి అంగడి ఆదాయం రూ.21.14 లక్షలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 7:** రఘునాథపల్లి మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే అంగడికి బహిరంగ వేలంను పంచాయ తీ కమ్యూనిటీ హాల్లో బుధవారం నిర్వహించారు. బహిరంగ వేలం పాటలో 16 మంది పాల్గొనగా, నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి చెందిన ఎలుసూరి నర్సింహ్మా రూ.21.14 లక్షలకు పాట పాడి అంగడిని దక్కించుకున్నారు. అంగడి నిర్వహించే కాల వ్యవధి ఈ నెల 8 నుండి 31 మార్చి 2025 వరకు అంటే ఎనిమిది నెలల పాటు ఉంటుంది. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ రెడ్డి, ఎంపివో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.